# కర్నూలు | నంద్యాల వార్త

29 నవంబరు , 2023 బుధవారం పేజీలు 4


## హెలిప్యాడ్ స్థలాన్ని అధికారులతో పరిశీలించిన ఎమ్మెల్యే



**బనగానపల్లె, నవంబర్28, ప్రభాతవార్త:** అవుకు రెండవ టన్నెల్ ఈనెల 30వ తేదిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడం జరుగుతుందని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు. మంగళవారం హెలిప్యాడ్ స్థలాన్ని, పైలాన్ ఏర్పాట్లను అధికారులతో కలిసి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతాన్ని సస్యశా్యమలం చేయాలనే మహాసంకల్పంతో 2007వ సంవత్సరంలో నాటి ముఖ్యమంత్రి స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి శంకుస్థాపన చేయడం జరిగిందని నేడు ఆయన తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడం చాలా ఆనందంగా ఉందని రాయలసీమ ప్రాంతం కరువుకోరల్లో నుంచి రైతాంగం అల్లాడిపోయే పరిస్థితుల్లో ఆనాడు స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి జలయజ్ఞం ద్వారా రాయలసీమ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలనే సంకల్పంతోనే ఈ పథకానికి ఆనాడు భూమిపూజ చేయడం జరిగిందని చెప్పారు. ఆయన కల నేడు ఆయన తనయుడు ద్వారా నెరవేరబోతుందని ఈ ప్రాంతంలో 11ఏ సూయిజ్ పనులు 75శాతం పూర్తికావడం జరిగిందని మిగతా 25శాతం పనులు పూర్తిచేస్తే ఈ ప్రాంతవాసులకు పంట కాలువ ఏర్పాటు చేయాలని తెలిపారు. అంతేకాకుండా ఎస్సార్బీసీ ప్రధాన కాలువ మలుపు వద్ద ఎస్నోసార్లు కెనాల్‌కు గండిపడడం జరిగిందని వాటికి శాశ్వత నిర్మాణం కొరకు దాదాపు రూ.6కోట్లతో అధికారులు ప్రతిపాదనలు తయారుచేసి పంపించడం జరిగిందని తెలిపారు. వాటికి ముఖ్యమంత్రి నిధులు మంజూరు చేస్తే శాశ్వత పరిష్కారం లభిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డోన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, ఎస్సార్బీసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చెంగాయ్య, ప్రాజెక్టు జనరల్ మేనేజర్ శ్రీహరి, ఆర్‌అండ్‌బీ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్‌రెడ్డి, డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సునీల్‌రెడ్డి, ఎస్సార్బీసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్‌బాబు, అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గుండం సూర్య ప్రకాష్‌రెడ్డి, వైసీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి,, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వర్చువల్ పద్ధతిలో 220కేవీ.. సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన

**: సబ్‌స్టేషన్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ చేతులమీదుగా శంకుస్థాపన**



**గడివేముల, నవంబర్28, ప్రభాతవార్త;** మండలంలోని కొరపోలూరు గ్రామంలో రూ.98.65 కోట్లు ఖర్చుతో నతూనంగా ఏర్పాటు చేయనున్న 220 కేవీ సబ్‌స్టేషన్‌ను వర్చువల్ పద్ధతిలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతులమీదుగా శంకుస్థాపన చేశారు. ఈ సబ్‌స్టేషన్‌తో చుట్టుపక్కల మండలాలకు నాణ్యమైన విద్యుత్‌తో పాటు రైతుకు 9 గంటల విద్యుత్ అందజేయడానికి వీలుగా ఉంటుందని సభా అధ్యక్షులు ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభా అధ్యక్షులు, ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ప్రభుత్వ సలహాదారు హామీబుల్లా, జిల్లా కలెక్టర్ మనజీర్‌జిలానీసామూన్, ఆర్‌డీఓ శ్రీనివాసులు, ఎంపీపీ నాగమద్దమ్మ, సర్పంచ్ మాలిక్‌బాషా, మండల కన్వీనర్ శివరామిరెడ్డి, నంద్యాల జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు శిరూపా శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ శివమల్లేశ్వరప్ప, కర్నూలు జిల్లా ట్రాన్స్‌కో ఎస్‌ఈ ఉమాపతి, ఈఈ మధుసూదన్, సివిల్ శ్రీనివాసరావు, డిప్యూటీ ఈఈ కృష్ణ, ఏడీఈ సతీష్, ఏఈ శరత్‌చంద్ర, ఏఈ కాలిక్‌బాషా, మండలంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బడులకేమో.. లక్షలు..కోట్లు..!

**- బువ్వ తినడానికి మాత్రం లేని ప్లేట్లు..**



**బడులకేమో నాడు-నేడు ద్వారా లక్షలు,కోట్లు బడికి వచ్చే పిల్లలకు మద్యాహ్నం భోజనం సమయంలో బువ్వ తినడానికి మాత్రం లేని ప్లేట్లు..నిజమేనండోయ్ సర్కారు బడికి వచ్చే పిల్లలకు భోజన సమయంలో ప్లేట్లు లేక పేపర్లు,పరీక్షలు రాసే అట్టాలలో తినే గతి పట్టిందంటే ప్రభుత్వం, పాలకులు, అధికారులు, ఉపాధ్యాయులు,మిడ్ డే మీల్స్ కాంట్రాక్టర్లు, విద్యాకమిటీ చైర్మన్లు కలిసి విద్యా వ్యవస్థను ఏ స్థాయికి దిగజార్చారో పై కాంతిచిత్రం చూస్తే ఇట్టే అర్థమవుతుంది. వివరాల్లోకి వెళితే..**

**ఆదోని,నవంబరు 28,ప్రభాతవార్త** ఆదోని పట్టణంలోని నెహ్రూమెమోరియల్ ఉన్నత పాఠశాలలో సుమారు 2276మందికి పైగా విద్యార్థిని,విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఈ పాఠశాలకు వైకాపా ప్రభుత్వం ఏర్పడ్డాక రంగులు,హంగులతో మొదటి,రెండో దశలో నాడు-నేడు ద్వారా కోట్ల రూపాయలు అందించింది. పైగా మా ప్రభుత్వంలో పౌష్టికాహారాలు రోజుకో మెనూ పేరుతో గుడ్లు, చిక్కీలు, రాగిజావా, పాలకూర, దోసకాయల పప్పు అందిస్తున్నామని గొప్పలు చెపుతుంది కానీ బడి పిల్లలు తినడానికి ప్లేట్లు మాత్రం ఇవ్వలేదా..? అంటే ఇచ్చారో.. ఇవ్వలేదో.. మాకు తెలీదనే చెబుతున్నారు. బడిపిల్లలు ప్లేట్లు ఎందుకు లేవని అడిగితే మా మాష్టారులు ప్రభుత్వం ఇన్ని ఉచితంగా ఇస్తుంది కనీసం మీ కడుపుకు తినడానికి మీ ఇంట్లో నుంచి ప్లేట్లు తెచ్చుకోలేరా..?అంటూ సర్కారు సారులు చెబుతున్నారని బడికి వచ్చే అభంశుభం తెలియని పిల్లలు అమాయకంగా తెలుపుతున్నారు. ప్రభుత్వ బడులలో మద్యాహ్నం భోజన సమయంలో ఏ కూర చేసినా రసంలాగే ఉంటుంది కాబట్టి అంతా పేపరుకే అంటుకుని పేపరు సైతం కరిగి తెలిసో తెలియక తినే పరిస్థితికి వస్తుండడంతో కొందరు తల్లిదండ్రులు ప్రభుత్వానికి, అధికారులకే ఏమాత్రం చిత్తశుద్ధి లేకనే మా పిల్లలకు ఈ గతి పట్టిందని వారి పిల్లలను మద్యాహ్నం భోజనం కూడా తిననీయకుండ ఇంటికి పిలుచుకుని వెలుతున్నారు. నాడు -నేడు పనులలో చాలావరకు పాఠశాలలో అవినీతి జరుగుతున్నాయని మనం వార్తలలో తరచూ చూస్తూనే ఉంటాము. ఈ పిల్లల వలనే కదా ఆ నిధులు వచ్చేవని కనీసం ఉడతాభక్తిగానైనా ప్లేటులు తేవచ్చు అధీలేక అతీగతి లేకున్నా స్వచ్ఛంధ సంస్థలకు దానం చేయండని చెప్పినా వారే స్వచ్ఛంధంగా తెచ్చిస్తారని ఈ సంఘటనలను చూసినవారు సైతం చర్చించుకుంటున్నారు. ఇకనైనా పాఠశాలలను,భోజనాలను పర్యవేక్షిస్తున్నామని వచ్చే నాయకులు,అధికారులందరు గుడ్డు ఉడికిందా..అన్నం ఉడికిందా..రాగిజావ ఇచ్చారా..అని అడగడం మానేసి వారికి బడిపిల్లలపై ఏమాత్రం శ్రద్ధ,చిత్తశుద్ధి ఉన్నా ముందు మీకు భోజనం తినడానికి ప్లేట్లు ఉన్నాయా..?లేవా..చూడాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.





## సైకిల్ అభ్యర్థిగా ఫరూక్..!

**- రాజీనామా బాటలో భూమావర్గం ?**

**: కార్యకర్తలను సముదాయిస్తున్న భూమా?**
**: నంద్యాల్లో ఏమి జరుగ బోతుంది..?**
**: రంకేలేస్తున్న వైపిపి శిభిరం..!**
**: నాయకుల కుమ్ములాట పార్టికి చేటేనా..?**





నంద్యాలలో టిడిపి పార్టీ 2024లో.. బ్రహ్మానందరెడ్డికే టికెట్టు అంటు అందరూ ఊహించారు. అయితే ఉన్నటుండి అదిష్టానం 2024 నంద్యాల తెలుగు దేశం అభ్యర్థి ఫరూక్‌గా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీనితో భూమా పరిస్థితి అగమ్య గోచరముగా తయారు అయింది.పార్టీ కష్టాల్లో ఉన్న సమయంలో అండగా నిలిచి అన్ని కార్యక్రమాలు చేస్తు క్యాడరును కాపాడుకుంటూ వచ్చిన తనకు పార్టి హ్యాండు ఇవ్వడముపై జీర్ణించుకోలేక పోతునట్లు సమాచారం..

**నంద్యాల, ప్రభాతవార్త ప్రతినిధి:**

2లో

## ప్రజాసేవ చేస్తున్న వాళ్లము తప్పులు చేయము : ఎమ్మెల్యే

**ఆదోని,నవంబరు 28,ప్రభాతవార్త** ప్రజాసేవ చేస్తున్న వాళ్లము మేము తప్పులు చేయము,చేయబోమని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం ఆయన స్వగృహంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనవసరంగా కొన్ని తెదేపాకు సంబంధించిన మీడియాలు, మరికొందరు కావాలనే నాపై,మా కుటుంబంపై,మా పార్టీపై ఆరోపణలు చేస్తున్నారన్నారు. నిజానిజాలు ఆదోని ప్రజలకు తెలుసునని తెలిపారు. మా వద్దకు పొలాలు,స్థలాల విషయంలో గత ప్రభుత్వంలో భాదింపబడ్డవారు వచ్చి మాకు న్యాయం చేయండని మా గడప తొక్కినప్పుడు ప్రజా నాయకులుగా ఉన్న మేము వారికి చట్టపరంగా న్యాయం చేశామని అందుకే ప్రతిపక్షాలతో ఇలాంటి భూ ఆరోపణలు ఎదుర్కోవలసి వస్తుందన్నారు. వ్యవస్థలను శాసిస్తూ అధికారులను బదిలీ చేయించి చట్ట వ్యతిరేక కార్యకలాపాలతో కోట్లు సంపాదిస్తున్నామని కొందరు మాపై బురదజల్లుతున్నారన్నారు. పుట్టుకతోనే భూస్వాములు మేము వ్యవస్థలను శాసించే అవసరం మాకు లేదని చట్టవ్యతిరేక వ్యాపారాలు,వ్యవహారాలు చేయవలసిన ఖర్మ మాకు పట్టలేదని మండిపడ్డారు. ఆదోని ప్రజలు గెలిపించి సేవ చేసే అవకాశం కల్పించారు అదిచాలు మాకు అని అన్నారు. అనవసరంగా మాపైన,మా ప్రభుత్వంపైన పడి ఏడ్చే వారికి ఒకటే తెలియజేస్తున్నానను నేను కానీ,నా కుటుంబం కానీ ఎవరైనా ప్రజలకు సంబంధించిన స్థలాలు,భూముల విషయంలో కలగచేసుకుని మేము దోచుకున్నట్లు ఆధారాలతో నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని విపక్షనాయకులకు ఎమ్మెల్యే సాయి సవాల్ చేస్తూ చాలెంజ్ విసిరారు. ఈ సమావేశంలో పట్టణ గౌరవ అధ్యక్షులు చంద్రకాంత్‌రెడ్డి,మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.




## పోలీసుల.. క్రిమినల్ పంచాయతీ..!

- నారాయణ కాలేజ్ బూతు వీడియోల కేసులో విమర్శలు
- క్రైమ్ జరిగిన స్టేషన్ పరిధి.. సెటిల్మెంట్ జరిగిన స్టేషన్ పరిధి వేర్వేరు
- బ్లాక్మెయిల్ చేసినట్లు ఆధారాలున్నా.. బైండోవర్ కేసుతో సరి..!
- అసలు బూతు వ్యవహారంపై ఫిర్యాదు లేదంటూ.. కప్పిపుచ్చిన పోలీసులు..!

**ఓ పెద్దమనిషి నీతి నియమం లేకుండా మహిళలను, విద్యార్థులను లోబర్చుకొని కళాశాలలో రాసలీలలు జరిపాడు.. ఆ విషయాన్ని వీడియోలు తీసి కొందరు బ్లాక్మెయిల్ చేశారు... చర్యలు తీసుకోవాల్సిన పోలీసులు కేసులు నమోదు చేయకుండా సెటిల్మెంట్ చేశారన్న విమర్శలు వచ్చాయి. కళాశాలలో కామ పురాణం జరిగిందనడానికి వీడియోలు... బ్లాక్ మెయిలింగ్ చేశారనడానికి ఆధారాలు ఉన్నప్పటికీ ఐపీసీ సెక్షన్లు సరిపోవు అంటూ కేవలం బైండోవర్ కేసుతో సరిపుచ్చారనే చర్చ జరుగోతంది. ఇదంతా సదరు రాసలీలల పెద్దమనిషికి పోలీస్ డిపార్ట్మెంట్ ఇచ్చిన మద్దతు అనే విమర్శలు పోలీసు ప్రతిష్టను మసకబారుస్తున్నాయి. ఈ విషయంపై ఖచ్చితమైన చర్యలు తీసుకొని కళాశాలలో కామపురాణంపై పోలీసులు విచారణ చేసి తమ సిన్సియారిటీ నిరూపించుకోవాలని స్థానికులు కోరుతున్నారు.**

**కర్నూలు, ప్రభాతవార్త:**

కర్నూలు నగరంలోని నారాయణ కళాశాలలో అక్కడి సీఈవో లింగేశ్వర్ రెడ్డి కొందరు మహిళలతో అత్యంత సన్నిహితంగా ఉండటాన్ని కొందరు వీడియోలు తీశారు. బ్లాక్ మెయిల్ చేశారు. వారికి డబ్బుతో పాటు ఇల్లు. ఇంటి స్థలాలు ఇచ్చాడు. మళ్లీ బ్లాక్ మెయిల్ చేయడంతో పోలీసులను ఆశ్రయించాడు. ఇక్కడే పోలీసులు తమ సిన్సియార్టీ ప్రజలకు అర్థమయ్యేలా వ్యవహరించారు. సదరు బూతు పురాణం జరిగిన కళాశాల కర్నూలు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉంది. కానీ ఈ కేసుకు సంబంధం లేని కర్నూలు తాలూకా పోలీస్ స్టేషన్లో విచారించారు. సెటిల్‌మెంట్ చేశారు. బ్లాక్‌మెయిలర్‌ను దండించి వారి నుంచి డబ్బు, ఇంటి స్థలాలు వెనక్కు తీసుకున్నారు. అక్కడే బైండోవర్ కేసు నమోదు చేశారు. ఈ పోలీస్ స్టేషన్ల పరిధి మార్పు ఎందుకు జరిగింది అనే విషయం మొదటి ప్రశ్న. ఆ స్టేషన్ పరిధిలో బెదిరించారని కథ చెబుతున్నట్లు చర్చ జరుగుతోంది. తర్వాత లింగేశ్వర్‌కు సంబంధించిన వీడియోలు పోలీసుల వద్దకు చేరాయి. కానీ సదరు వీడియోలు చూసి ఆనందించారో లేక అభినందించారో తెలియదు గానీ ఆ వీడియోలపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఫిర్యాదు లేదు కావున వీడియోలలో ఉన్న మహిళలు వచ్చి ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని చెబుతున్నారు. అలాంటి ఫిర్యాదులు లేకపోతే ఎవరైనా ఎక్కడైనా ఎలాంటి బూతు పురాణాలైనా నడపవచ్చు అని సంకేతం ఇచ్చేలాగా వ్యవహరించారన్న విమర్శ వినిపిస్తోంది. సాధారణంగా ఇద్దరు తాగుబోతులు కొట్టుకుంటే ఫిర్యాదు లేకపోయినా...

• వివరాలు 2లో

## టీడీపీకి ప్రజల మద్దతు పెరుగుతోంది - మాజీ మంత్రి



**చాగలమర్రి, నవంబర్28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి రోజు రోజుకు మద్దతు పెరుగుతుందని మాజీ మంత్రి భూమా అఖిలప్రియా పేర్కొన్నారు. మండలంలోని చింతలచెరువు గ్రామంలో రెండవ రోజు బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ఆమెకు సర్పంచ్ మాధవీ,నాయకులు నారాయణరెడ్డి, మండల కన్వీనర్ నరసింహారెడ్డి,నాయకులు,కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆమె ఇంటింటికి వెళ్లి బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీచేసి టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే చంద్రబాబు నాయుడు ప్రకటించిన పథకాలు అమలు చేస్తామన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో కేవలం కక్షపూరితమైన రాజకీయాలే నడుస్తున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువ శాతం ముఖ్యమంత్రి నియోజకవర్గంలోని పులివెందుల తాలుకాలోనే రైతులు ఎక్కువ మంది ఆత్మహత్యలు చేసుకున్నరన్నారు. పూర్తిగా అభివృద్ధి కుంటుపడిందని తాము అధికారంలోకి వచ్చిన వెంటనే మరల గతంలో మాదిరిగానే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. రైతులు వరుసగా నాలుగు సంవత్సరాలుగా తీవ్రంగా నష్టపోయారని వారిని ఎక్కడ కూడా ఆదుకున్న పరిస్థితిలేదన్నారు. కేవలం వారి ఆర్భాటాలు చెప్పుకుంటూ ప్రసంగాలు చేసుకుంటూ ప్రజలను మభ్య పెడుతున్నరన్నారు. ఆళ్లగడ్డ తాలుకాలో ఇటువంటి నీచరాజకీయ సంస్కృతి గతంలో ఎన్నడు కూడా చూడలేదని తమ తల్లిదండ్రులు ఎమ్మెల్యేగా, ఎంపిలుగా ఉన్నప్పుడు కూడా ఎవరి మీద కక్షసాధింపు చర్యలు చేయలేదన్నారు. వీరి మాదిరిగానే గతంలో తాము కూడా అనుకుని ఉండి ఉంటే పరిస్థితి వేరేలాగా ఉండేదన్నారు. ఇప్పటికైనా కక్షసాధింపు చర్యలు మానుకొని ప్రజలకు సేవ చేయాలని సూచించారు. ప్రజలకు ఎవరు సేవ చేస్తారో ఆ నాయకుడిని ఎన్ను కోవాలని ఆమె కోరారు. మూలే నరసింహారెడ్డి, చెన్నకేశవరెడ్డి, రామచంద్రారెడ్డి, బాల గుర్రప్ప, చెన్నపురెడ్డి,పాల షరీఫ్, ఈశ్వర్‌రెడ్డి, కొండయ్య, చంద్రశేఖర్‌రెడ్డి, సంజీవరెడ్డి, నాగేం ద్రయాదవ్, అనిఫ్, గుత్తి నరసింహులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైద్యరంగానికి అత్యధిక ప్రాధాన్యత

**- కార్పొరేట్‌స్థాయిలో వైద్యం**
**- మంత్రి బుగ్గన, ఎమ్మెల్యేలు, ఎంపీ**




**కర్నూలు అర్బన్, నవంబరు 28, ప్రభాతవార్తః** ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని కార్డియాలజి విభాగంలో రూ.5.95 కోట్లతో ఏర్పాటు చేసిన న్యూ క్యాథ్‌ల్యాబ్‌ను న్యూ డయాగ్నస్టిక్ బ్లాక్‌తో రూ.3.5 కోట్లతో ఏర్పాటు చేసిన సిటి స్కాన్‌ను రక్తనిధి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా రాష్ట్ర ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ వివిధ విభాగాల్లో ఏర్పాటు చేసిన యంత్రాల పనితీరును సంధిత వైద్యుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. క్యాథ్‌ల్యాబ్ ద్వారా గుండెకు సంబంధించిన యాంజియో న్యూరాలజికి, నెఫ్రాలజికి మెదడుకు సంబంధించిన రక్తపు నాళాల్లో ఏర్పడుతున్న అడ్డంకులను గుర్తించవచ్చన్నారు. సిటిస్కాన్ ద్వారా శరీరంలో ఉండే గుండె లివర్ ప్యాంక్రియాస్, బ్లాడర్, రక్తనాళాలు, ఎముకలు స్కాన్ చేసి 360 డిగ్రీల మనిషిని స్కాన్ చేయవచ్చన్నారు. అదేవిధంగా పెద్దరక్తనిధి కేంద్రాన్ని కూడ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పెద్ద పెద్ద ప్రైవేట్ అసుపత్రుల్లాగ, ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో కూడ కోట్ల రూపాయల ఖర్చుతో ఎంతో అధునిక టెక్నాలజి కలిగిన పరికరాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. కర్నూలు జిల్లా ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు పక్క జిల్లాలతో పాటు సరిహద్దు ప్రాంతమైన తెలంగాణ నుంచి కూడ ఎక్కువ శాతం ప్రజలు వస్తుంటారని పేద ప్రజలకు మంచి వైద్యం అందించాలన్న లక్ష్యంతో వీటిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుంచి ముఖ్యమంత్రి ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారన్నారు. 200 వరకు ఉన్న 104 వాహనాలను 900 వరకు పెంచారని 400 వరకు 108 వాహనాలు ఉంటే ఈప్రభుత్వంలో దాదాపు 1000 వరకు 108 వాహనాలు పెంచడం జరిగిందన్నారు. 2014 నుంచి 2019 వరకు ఆరోగ్యశ్రీ కింద దాదారూ 5 వేలు కోట్లు ఖర్చుచేయడం జరిగితే, ప్రస్తుత రాష్ట్రప్రభుత్వ అధ్వర్యంలో మూడు వేల రకాల జబ్బులకు సుమారు 10 వేల కోట్లు ఖర్చుచేశామన్నారు. గతంలో 20 లక్షల మందికి చికిత్స అందిస్తే వైసీపీ ప్రభుత్వంలో 45 లక్షల మందికి వైద్యసేవలు అందించామని పేర్కొన్నారు. విద్యకు, వైద్యానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, పార్లమెంటు సభ్యులు డా.సంజీవ్‌కుమార్, ఎమ్మెల్సీ మధుసూధన్, జిల్లా కలెక్టరు డా.జి సృజన, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి,కర్నూలు ఎమ్మెల్యే హాఫిజ్‌ఖాన్, మేయర్ బి వై రామయ్య, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వెంకటరంగారెడ్డి, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా.సుధాకర్, వైద్యసిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా పూలే ఆదర్శప్రాయుడు

**- ఎంపీ డాక్టర్ సంజీవ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన**

**కర్నూలు, నవంబర్ 28, ప్రభాతవార్త :** మహాత్మా జ్యోతిబా పూలే అందరికీ ఆదర్శప్రాయుడు అని కర్నూలు ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా కర్నూలు నగరంలోని బిర్లా గేట్ వద్ద వున్న మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి కర్నూలు పార్లమెంట్ సబ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన పూల మాల వేసి ఘన నివాళులర్పించారు. కర్నూలు పార్లమెంట్ సబ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ సామాన్య జీవితంతో అసాధారణంగా కృషి చేసిన మహాత్మ జ్యోతిబా పూలే వెనుకబడిన వర్గాల ఆశాజ్యోతి అన్నారు. సమాన హక్కుల కొరకు, అట్టడుగు జాతుల విద్యాభివృద్ధి కోసం సమాజంలో విప్లవాత్మక మార్పులు తీసుకొని వచ్చారన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన మాట్లాడుతూ జ్యోతిబా పూలే స్ఫూర్తితో నేటి యువత ముందుకు సాగాలని అన్నారు. బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిబా పూలే అన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే అందరికీ ఆదర్శప్రాయం అని, ప్రబుత్వ ఆధ్వర్యంలో మహానుభావులు జ్యోతిబా పూలేను స్మరించుకుంటూన్నామన్నారు. బడుగు బలహీన వర్గాల వారు ఎలా నడుచుకోవాలని దిశ నిర్దేశం చేసిన మహానుభావులు పూలే అన్నారు. సమాజంలో కుల, మత విభేదాలు లేకుండా లింగ విభేదాలు లేకుండా మనిషిని మనిషి ఏ విధంగా గౌరవించాలి అనేది విద్యతోనే సాధ్యమవుతుందని అనే సమాచారాన్ని మనకు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ వెంకటలక్ష్మి, ఏఈఓ జాకీర్ హుస్సేన్, మరియు కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## పేదింటి మహిళ ఆర్థికస్వావలంబన సాధించేందుకే -శిల్పా నాగినిరెడ్డి

**నంద్యాల క్రైం, నవంబరు 28, ప్రభాతవార్తః** పేదింటి మహిళల ఆర్థికస్వావలంబన సాధించేందుకే శిల్పా సిల్క్‌డెవలప్‌మెంట్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని శిల్పా మహిళా సహకార్ బ్యాంకు చైర్మన్ నాగిని రవిశింగారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఎన్‌జిఓ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన శిల్పా సిల్క్‌డెవలప్‌మెంటు సెంటర్‌ను ఆమె ప్రారంభించారు. నేటికి 8 వేల మంది పేదింటి మహిళలకు టైలరింగ్, మగ్గం, వర్కులో శిక్షణ ఇచ్చామని తెలిపారు. అలాగే వారి కుటుంబానికి అసరగా శిల్పా సహకార్ బ్యాంకు అసరగా నిలబడుతుందని పేర్కొన్నారు. శిల్పాసేవా సమితి ద్వారా ఏర్పాటు చేసిన శిల్పా సిల్క్‌డెవలప్‌మెంట్



సెంటర్లలో ఇప్పటికే 8 వేల మంది మగ్గం, వర్కునందు కుట్టుశిక్షణ అందించి సర్టిఫికెట్లు అందించడం జరిగిందన్నారు. పేదింటి మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని వారి కుటుంబానికి అసరగా నిలిచేందుకు తమవంతుగా సిల్క్‌డెవలప్‌మెంట్ సెంటర్ల ఏర్పాటు చేశామన్నారు. ఈకార్యక్రమంలో శిల్పా సహకార బ్యాంకు డైరెక్టరు పూర్ణిమా, టైలరింగ్ శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయండి - మంత్రి బుగ్గన



**బేతంచెర్ల, నవంబర్28, ప్రభాతవార్త:** మండల పరిధిలోని హెచ్ కొట్టాల సమీపంలో రూ. 2కోట్లతో నిర్మిస్తున్న వాల్మీకి భవన పనులను రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు, గుత్తేదారులతో ఆయన మాట్లాడుతూ నాణ్యతతోపాటు పనులను వేగవంతం చేయాలని ఆదేశించడం జరిగింది. ఆయనతోపాటు ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డి, వాల్మీకి నాయకులు రాముడు, మురళీకృష్ణ, రామానాయుడు తదితరులు ఉన్నారు.

## మహాత్మజ్యోతిరావుపూలే స్ఫూర్తితో వైసీపీ ప్రభుత్వం



**నంద్యాల క్రైం, నవంబరు 28, ప్రభాతవార్త:** మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలు, మార్గదర్శకాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రగతి పథంలో ముందడుగులు వేస్తుందని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పూలే వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక పద్మావతీనగర్ ఆర్చీ వద్ద ఏర్పాటు చేసిన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి పాటుపడిన జ్యోతిరావు పూలే సమాజానికి చేసిన అసమాన సేవలు, సంస్కరణలు కొనియాడారు. బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి కృషిచేసి గొప్ప సామాజిక సేవకునిగా గుర్తింపు పొందారని తెలిపారు. అనేక విద్యసంస్థలను స్థాపించి చదువుతోనే సాధించవచ్చని తెలిపారు. బిసి అంటే బ్యాక్‌వర్డు క్లాస్ కాదు బ్యాక్‌బోన్ క్లాస్ అని నిరూపించారన్నారు. ముఖ్యమంత్రి బిసిలకు అభివృద్ధి చేసేందుకు అనేక సంక్షేమ పథకాలను సామాజిక రాజకీయ రంగాల్లో ప్రత్యేక స్థానాలను హోదాలను కల్పించారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, ఏపీఎస్పీ డిసిఎల్ డైరెక్టరు శశికళారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పాంషావలి, సుబ్బరాయుడు, పున్నాశేషయ్య, జాకీర్ వుశేన్, కౌన్సిలర్లు విజయభాస్కర్, మేస చంద్రశేఖర్, అమృతరాజ్, కాల్వ నాగరాజు, గోపాల్‌రెడ్డి, లక్ష్మినారాయణ, పార్థుడు, కిరణ్‌కుమార్, రహంతుల్లా, శ్రీరాములు, విజేశ్వర్‌రెడ్డి, కత్తి శంకర్, గోరే, ట్రైలర్ శివ, కారు రవికుమార్, రమేష్, ఫైలెట్ లోకేష్, పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలేకు నివాళీలు అర్పించిన ఎమ్మెల్యే



**నందికొట్కూరు, నవంబర్ 28, ప్రభాతవార్త:** మహాత్మ జ్యోతిరావు పూలె 133వ వర్ధంతి సంధర్భంగా మంగళవారం నియోజకవర్గం ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతు 1827 ఏప్రిల్ 11 మహారాష్ట్రలోని సతారా జిల్లాలోని వ్యవసాయ తోటమాలి కులానికి చెందిన జ్యోతిరావ్, గోవిందరావ్ దంపతులకు జన్మించాడని, ఆయన బహుజన సమాజం కోసం విశేషంగా కృషి చేశాడని, అట్టడగు బలుగు బలహీన వర్గాలకు అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీడని ఆయన అడుగుజాడలలో నడవాలని, అణగారిన కులాల ప్రజల్లో విద్యావ్యాప్తికి పాఠశాలలు ఏర్పాటు చేశారని, మనిషిని మహోన్నతుడిగా తీర్చిదిద్దేది విద్య ఒక్కటే అని నమ్మిన వ్యక్తి అని ఎమ్మెల్యే కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మొల్ల జాకీర్‌హుశ్శేన్, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి డా. వనజ, వైసిపి జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు సగినేల వెంకటరమణ, జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ ఇనాయతుల్లా, వైకాపా నాయకులు తమ్మడపల్లి విక్టర్, రిటైర్డ్ ఎస్సై పి. జాన్, చందమాల బాలస్వామి, నాగన్న, ముజీబ్, ప్రవీణ్, బాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా గెలుపుకు ప్రతిఒక్కరు కృషి చేయాలి

:- టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ



**ఆదోని రూరల్, నవంబరు 28, ప్రభాతవార్త :** ఆదోని నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీ గెలుపుకు ప్రతిఒక్క కార్యకర్త కృషి చేయాలని టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ అన్నారు. మంగళవారం పట్టణంలోని పెద్దమసీదు పరిధిలో టిడిపి పట్టణ మాజీ అధ్యక్షుడు, రాష్ట్ర తెలుగు యువత మాజీ కార్యదర్శి కె ముజీబ్ అహ్మద్ గుడిసె కృష్ణమ్మను ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేయాలనే ధ్యేయంతో నియోజకవర్గంలో తెదేపా జెండా ఎగురవేయాలని తెలుగుదేశం పార్టీలో చురుకైన కార్యకర్తగా మీరు పని చేయాలని ముజీబ్ అహ్మద్‌ని కోరారు. అనంతరం గుడిసె కృష్ణమ్మను శాలువా, పూలమాలతో సత్కరించారు. టిడిపి రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు, వడ్డేమాన్ గోపాల్, రాఘవేంద్ర రెడ్డి, ఇందిరానగర్ వీరేష్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల భవిషత్తుకు చంద్రబాబు గ్యారెంటీ



**నందికొట్కూరు, నవంబర్ 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజలకు టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గ్యారెంటీ అని అభివృద్ధి బాబుతోనే సాధ్యమని నంద్యాల పార్లమెంట్ టిడిపి సీనియర్ నాయకులు తెలిపారు. మంగళవారం పట్టణంలోని ఆరవ వార్డులో (సుబ్బారావు పేట)లో భవిషత్తుకు బాబు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన ఇంటింటికి తిరిగి చంద్రబాబు ప్రకటించిన మ్యానిఫెస్టోను ఆయన వివరించారు. జగన్ ప్రభుత్వం నాలుగున్నర ఏళ్ళలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని కేవలం ప్రతిపక్షాను భయభ్రాంతులకు గురి చేస్తు విధ్వంస పాలన చేస్తున్నాడని, ప్రజలు దీంతో విసుగు చెందారని చంద్రబాబు పాలన కోరుకుంటున్నారని, ఇచ్చిన హామీలను నెరవేర్చగల సత్తా బాబుకే సాధ్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు జయసూర్య, ఐటిడిపి ముర్తుజావలి, లీగల్ సెల్ నాయకులు జాకీర్‌హుశ్శేన్, మైనార్టీ సెల్ అధ్యక్షులు షకీల్‌అహ్మద్, టిడిపి నాయకులు మల్లికార్జునరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, గిరీశ్వర్‌రెడ్డి, జమీల్, నాగముని, రసూల్, కళాకర్, రవి తదితరులు పాల్గొన్నారు.

# కోడుమూరులో లోపించిన పోలీసుల నిఘా..

- ప్రజల ఆస్తులకు రక్షణ ఎక్కడ ..?
- వరుస దొంగతనాలతో బెంబేల్లుతున్న ప్రజలు
- పెట్రేగి పోతున్న ఇసుక మాఫియాకు అడ్డుకట్ట ఏది .. ?
- ప్రకటనలకే పరిమితం అవుతున్న ఉక్కు పాదాలు



**కోడుమూరు, నవంబర్ 28, ప్రభాతవార్త :** పోలీసు సర్కిల్ కేంద్రమైన కోడుమూరులో పోలీసు నిఘా లోపించడంతో వరుస దొంగతనాలు పేట్రేగిపోతున్నాయని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. పట్టణంలో జరుగుతున్న వరుస దొంగతనాల వల్ల ప్రజలు బెంబేల్లుత్తున్నారు. పోలీసుల నిఘా లోపించడం తోనే తమ ఆస్తులకు రక్షణ కరువైందన్నారు. పట్టణంలో గత రెండు రోజుల కింద మహాలక్ష్మి కాలనీలో నివాసం ఉంటున్న లావణ్య ఇంటిలో గత రెండు రోజుల కిందట భారీ స్థాయిలో గుర్తుతెలియని దొంగలు 28 తులాల బంగారు, మూడున్నర కేజీల వెండి, లక్షల రూపాయల నగదును దొచుకొని ఆ ఇంటిని లూఠీ చేసిన సంఘటన కోడుమూరు పట్టణంలో సంచలనం రేకితించింది. పట్టణంలో ఇంతటి భారీ స్థాయిలో దొంగతనం జరగడం ఇది రెండవ సారి. ఇలా చెప్పుకుంటూ పోతే ఇక్కడి పోలీసుల రికార్డుల్లో అధిక శాతం దొంగతనాల కేసులే ఉండటం గమనార్హం.. ఇది ఇలా ఉండగా పట్టణంలో ఇళ్ల దోపిడీలతో పాటు పట్టణంలోని ప్రధాన రహదారుల్లో ఉన్న టీకొట్టు దుఖాణాలల్లో కూడా వరుస దొంగతనాలు జరుగుతూనే ఉన్నాయి. ఇక్కడ తరుచూ జరిగే దొంగతనాల వల్ల కొంత మంది టీకొట్టు వ్యాపారులు వారి కొట్టులకు సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకున్నప్పటికీ అక్కడ జరిగే దొంగతనాలపై వాటిని ఛేదించడంలో పోలీసులు ఘోరంగా విఫలం అవుతున్నారని స్థానిక ప్రజలు పోలీసుల చర్యలపై విస్తూపోవడం శోచనీయం. ఇలా దొంగతనాల వల్ల నష్ట పోయిన బాదితులకు పోలీసుల నుంచి ఎలాంటి రికవరి చేసిన దాఖలాలు కూడా లేవన్న విమర్శలు కూడా ఉన్నాయి. అందుకే స్థానిక ప్రజలు ఇక్కడ తరుచూ జరిగే దొంగతనాల బారిన పడిన బాదితులకు ఇక్కడి పోలీసులు నుంచి న్యాయం జరగక పోవడంతో కొంత మంది వారి ఇళ్లలో దొంగతనాలు జరిగినా అలాంటి సమాచారాలను స్థానిక పోలీసుల దృష్టికి తీసుకురావడానికి జంకే పరిస్థితులు ఏర్పడడం విచారకరం.

**పేట్రేగి పోతున్న ఇసుక మాఫియా :**

కోడుమూరులో ఇసుక మాఫియాకు స్థానిక పోలీసులు అడ్డకట్ట వేయడంలో ఘోరంగా విఫలమౌతున్నారు. ఇక్కడ అర్ధరాత్రి 12.00 గంటల దాటితే పట్టణంలో అక్రమ ఇసుక రవాణా చేసే ట్రాక్టర్ల మోతతో ఆయా కాలనీ ల్లో జనం జాగరణ కాయాల్సి వస్తోంది. పట్టణంలో గత రెండు వారాల నుంచి అక్రమ ఇసుక రవణాను యథేశ్చగా సాగిస్తున్నా వాటిపై ఇక్కడి పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్న ఆరోపణలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. ఇసుక రవాణా చేసే ట్రాక్టర్ల మోత మోగిస్తున్నా .. ఈ శబ్దాలు రాత్రి పూట డూటీలు చేసే పోలీసులకు వినపడడం లేదా అని స్థానిక ప్రజలు వాపోపుతున్నారు.

**పోలీసుల ఉక్కుపాదాలు ప్రకటనలకే పరిమితం అవుతున్నాయి :**

కోడుమూరుకు బదిలీపై ఇక్కడకు వచ్చే ప్రతి పోలీసు అధికారి ముందుగా చెప్పే మాటలు ... అసాంఘిక శక్తులను ఏరి పారేస్తామని, ఇవే గాక మట్కా, పేకాటలపై ఉక్కు పాదం మోపుతామని పెద్ద ఎత్తున ప్రకటనలు చేయడం తప్ప ఆచరణలో ఇక్కడ అమలు కావడం లేదన్న ఆరోపణలు ఇక్కడి జనం నుంచి వస్తున్న మాటలు ఇవి.

## సివిల్ సప్లయ్ గోడౌన్ అకస్మికంగా చెక్ చేసిన జేసి



**నంద్యాల, నవంబరు 28, ప్రభాతవార్తప్రతినిధి :** ఆళ్లగడ్డ పట్టణ శివారుల్లో ఉన్న ఎపి సివిల్ సప్లయ్ గోడౌన్ జాయింట కలెక్టరు రాహుల్‌కుమారరెడ్డి అసకస్మికంగా తనికీ చేశారు. మంగళవారము నంద్యాల జిల్లా జేసి రాహుల్‌కుమారరెడ్డి ఆళ్లగడ్డ పట్టణంలోని ఉన్న సివిల్ సప్లయ్ గోడౌన్ యంయల్ఏ గుంగుల బ్రిజేంద్రనాదరెడ్డితో కలిసి తనికీ చేశారు ఈసందర్భముగా అయన మాట్లాడుతూ పేద ప్రజలకు అందించే రేషన్ విషయంలో ఎక్కడ జారీ పడవద్దని డీలర్లకు మీరు సరఫరా చేసే రేషన్‌లో తూకాలు తక్కువ చేయరాదని ఒక వేల అలా చేస్తున్నారని తెలిస్తే నిర్ణయాలు చాలా కఠినంగా ఉంటాయని హెచ్చరించారు.

## మేగా కంపెనీ జిఎం నిర్భదం -సిపిఎం నాయకులపై కేసు నమోదు



**జూపాడుబంగ్లా, నవంబర్ 28, ప్రభాతవార్త :** జూపాడుబంగ్లా మండలంలోని చాబోలు గ్రామస్థులకు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మేగా కంపెనీ జిఎం రాముడును, మరి కొంత మంది సిబ్బందిని సిపిఎం నాయకులు, చాబోలు గ్రామస్థులు మంగళవారం కార్యాలయంలో నిర్బందించారు. ఈ సమాచారం తెలుసుకున్న ఎస్ఐ మారతీ శంకర్ సంఘటనా స్థలం వద్దకు వెళ్లి సిపిఎం నాయకులు నాగేశ్వరరావు, నాగన్న. పక్కీర్ సాహెబ్, గోపాలకృష్ణ మరి కొంత మందిని అదుపులోకి తీసుకున్నారు. మెగా కంపెనీ దగ్గర అక్రమంగా గుమ్మికూడి, కార్యాలయంలోకి అక్రమంగా ప్రవేశించి తమ డిమాండ్లు నెరవ్చేక పోతే అంతు చూస్తామని సిబ్బందిని బెదిరించి, వారిని ఆఫీసులో నుండి గెంటి వేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ మేరకు మెగా కంపెనీ హ్యూమన్ రిసోర్సు మహేందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కోన్నారు.

## సంక్షేమ ప్రధాత సిఎం జగన్- ఆర్థర్



**జూపాడుబంగ్లా, నవంబర్ 28, ప్రభాతవార్త :** రాష్ట్రంలో గతంలో ఏ ప్రభుత్వం హయాంలో అమలు చేయని సంక్షేమ పథకాలను అమలు చేస్తూ సంక్షేమ ప్రధాతగా ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి నిలుస్తున్నారని ఎమ్మెల్యే తొగూరు ఆర్థర్ అన్నారు. జూపాడుబంగ్లా మండలంలోని పారుమంచాల గ్రామంలో పల్లెకు పోదాం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా ఎంఎల్ఎ పాల్గొన్నారు. ముందుగా డిజిటల్ బోర్డును ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్ని ప్రభుత్వం అమలు చేసిందన్నారు. సిఎం అన్ని వర్గాల ప్రజలకు పారదర్శకమైన పాలన అందిస్తున్నారన్నారు. విద్య, వైద్య రంగాల అభివృద్ధికి అగ్రస్థానం ఇచ్చి నిరుపేదలందరికి వాటిని దరచేర్చారన్నారు. నందికొట్కూరు నియోజక వర్గానికి వివిధ సంక్షేమ పథకాల కోసం ప్రభుత్వం దాదాపు 2 వేల కోట్లు మంజూరు చేయడం హర్షనీయమన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి కింద నియోజక వర్గానికి రూ. 2.75 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తహాశీల్థార్ పుల్లయ్య యాదవ్, ఎంపిడిఓ నూర్జహాన్, ఈఓపిఆర్డీ చక్రవర్తి, వైద్యాధికారి యశస్విని, ఇంజనీర్లు బషీర్, నాగేంద్ర, జ్యోతి, ఎంపిపి సువర్ణమ్మ, సర్పంచులు ప్రకాశం, బాలమద్దిలేటి, చెంచిరెడ్డి, కరుణాకర్‌రెడ్డి, శివానందరెడ్డి, దేవసాయం తదితరులు పాల్గొన్నారు.

## ఫీజులు చెల్లించేదని విద్యార్థులను అవమానిస్తున్న శ్రీచైతన్యస్కూల్



**కర్నూలు విద్య, నవంబరు 28, ప్రభాతవార్త:** సమ్మెటివ్ అసెస్మెంట్ 1 పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో శ్రీచైతన్యస్కూల్ బ్రాంచి సెంట్రల్ ప్లాజాలో చదువుతున్న తమ పిల్లలు ఫీజులు కట్టలేదని ఎగ్జామ్ రూం బయట ఉంచి పరీక్ష మొదలయ్యాక కావాలనే కించపరచాలనే ఉద్దేశ్యంతో తమ తోటి విద్యార్థిని విద్యార్థుల ముందు స్నేహితుల ముందు ఫీజులు కట్టకుంటే ఎగ్జామ్స్ రాయించమని అవమానపరిచారని డిఇఓ రంగారెడ్డికి విద్యార్థుల తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. పదవతరగతి పబ్లిక్ ఎగ్జామ్ ఫీజు రూ. 500లు తీసుకున్నారని ప్రభుత్వ నిబంధనల మేరకు రూ. 125లు మాత్రమే ఉంటే వీరు రూ. 500లు వసూలు చేశారని తెలిపారు. విద్యాసాగర్ అనే పేరెంట్ ఫిర్యాదు చేస్తు మా అమ్మాయి స్కూల్ ఫీజు రూ. 32 వేలు అయితే ఇప్పటికే రూ. 16 వేలు కట్టానని అబ్బాయి ఫీజు రూ. 28 వేలుకు గాను రూ. 14 వేలు కట్టానని వచ్చేనెల మరికొంత కడదతానని చెప్పినా లేదు మాకు వత్తిళ్ల ఉన్నాయని ఖచ్చితంగా ఇప్పుడు 80 శాతం ఫీజు కట్టాల్సిందేనని లేనిపక్షంలో హాల్‌టిక్కెట్ ఇవ్వమని తోటి విద్యార్థుల ముందు అవమానపరుస్తున్నారని పేర్కొన్నారు. దీనిపై డిఇఓ రంగారెడ్డి స్పందిస్తు తాము ఇదివరకే పత్రికా ప్రకటన చేశామని 10వ తరగతి ఫీజు రూ. 125లు మించి తీసుకుంటే ఆస్కూల్‌పై చర్యలు తీసుకోని వాటి గుర్తింపు రద్దుచేస్తామని ఇంత వరకు తమకు ఎటువంటి ఫిర్యాదు అందలేదని ఫిర్యాదు అందితే విచారించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## విద్యుత్ ఉపకేంద్రం శంకుస్థాపన



**చాగలమర్రి, నవంబర్28, ప్రభాతవార్త:** మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో రూ. 138.59కోట్లతో నిర్మించ తలపెట్టిన 220కేవీ విద్యుత్ ఉపకేంద్రాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వర్చువల్ పద్దతిలో మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర జలవనరులశాఖ శాఖ ప్రభుత్వ సలహాదారు గంగుల ప్రభాకర్‌రెడ్డి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి, ట్రాన్స్ కో ప్రాజెక్టు ఎస్‌ఈ రామకృష్ణ తదితరులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. అనంతరం ముఖ్యమంత్రి డీవీడీలో వర్చువల్ కార్యక్రమాన్ని వీక్షించి అనంతరం శంకుస్థాపన బోర్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ముఖ్య మంత్రి ఆళ్లగడ్డలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఇచ్చిన హామీ మేరకు 220కేవీ విద్యుత్ ఉపకేంద్రాన్ని శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ఇది పూర్తయితే రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడం సులభతరంగా ఉంటుందన్నారు. ఈ ప్రాజెక్టు వేగవంతంగా నిర్మాణాన్ని పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శంకరమ్మబాయి, ఎంపిపి వీరభద్రుడు, జిల్లా జేసీఎస్ కోఆరినేటర్ షేక్‌బాబులాల్, మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి, ఎంపిటిసి వెంకటరాముడు, సాగునీటి సంఘం అధ్యక్షుడు శేష రమేష్, ఆపరేషన్ ఈఈ రమణారెడ్డి, డీఈలు రవికాంత్ చౌదరి, గోపినాథ్, తహసీల్దార్ సుభద్రమ్మ, ఎంపిడివో మహబూబ్ దౌలా, ఏఈలు షాజహాన్, అఖిల్, సర్పంచ్ గోవిందయ్య, నాయకులు గణేషరెడ్డి, పవన్‌కుమార్ బాబు, రామగురివిరెడ్డి, మనోహం రెడ్డి, వెంకటరమణ, చాంద్‌బాషా, రహిమాన్, సుబ్బరాయుడు, దస్తగిరి, నాయకులు పాల్గొన్నారు.

## సైకోపాలనకు స్వస్తి పలకండి



**హొళగుంద, నవంబరు 28, ప్రభాతవార్త :** సైకో పాలనకు స్వస్తి పలికి రాబోయే ఎన్నికల్లో నారా చంద్ర బాబునాయుడును ముఖ్య మంత్రిని చేయడమే తమ లక్ష్యమని ఆలూరు తెదేపా ఇంచార్జ కోట్ల సుజాతమ్మ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన హొళగుందలో రాజనగర్, జంగల కాలనీ, ఈబిసి కాలనీలో బాబు షూరిటీ–భవిష్యత్తుకు గ్యారెంటీ అనే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడబిడ్డ నిధి కింద 18సం॥లు దాటిన ప్రతి మహిళలకు నెలకు రూ. 1500లు, తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమంది పిల్లలకు ఏడాదికి రూ. 15వేలు తల్లి ఖాతాలో జమవుతాయన్నారు.

## గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా సమస్యలు పరిష్కారం

- యువనేత జయమనోజ్‌రెడ్డి



**ఆదోనిటౌన్, నవంబర్28, ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కారమే అజెండాగా పెట్టుకుందని, గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా ప్రజా సమస్యలు పరిష్కారమవుతున్నాయని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి తనయుడు, యువనేత జయమనోజ్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి, విద్య, వైద్యం అందించడమే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లక్ష్యమని చెప్పారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం 13వ వార్డు కార్వన్‌పేటలో ఆ వార్డు ఇన్‌చార్జి రామలింగేశ్వరయాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జయమనోజ్‌రెడ్డి, చైర్‌పర్సన్ బోయ శాంత, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి, మహిళా విభాగం జిల్లా కార్యదర్శి జిలేకాబీ, లింగాయతీ కార్పొరేషన్ డైరెక్టర్ మంజుల, పట్టణాధ్యక్షుడు దేవాతో పాటు పార్టీ కార్యకర్తలు, నాయకులు, మహిళలు గడప గడపకు తిరిగారు. ఇంటింటికి తిరుగుతూ జయ మనోజ్‌రెడ్డి ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, నవరత్నాల పథకాల ద్వారా ఏయే కుటుంబానికి ఏ మేరకు లబ్ధి పొందారో వివరిస్తూ ముందుకు సాగారు. అవ్వ, తాత, అన్న అంటూ ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్వన్‌పేటలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పండగ వాతావరణంలో జరిగింది. ప్రతి ఇంటా జయమనోజ్‌రెడ్డికి స్వాగతం పలుకుతూ ప్రజలు అభిమానంగా పలకరించారు. ప్రజలు తమ సమస్యలను జయమనోజ్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. ప్రజల కష్టాలు, సాధకబాధకాలను వింటూ ఆయా సమస్యలను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తానని భరోసానిచ్చారు. నవరత్నాల్లో ప్రతి కుటుంబాన్ని ఆదుకోవడం జరుగుతుందన్నారు. అక్కా చెల్లెమ్మలకు ఆసరా, సున్నా వడ్డీ, చేయూత, జగనన్న చేయూత, అమ్మ ఒడి, విద్యాదీవెన, ఆరోగ్యశ్రీ, ఫాస్టర్లకు, నాయిబ్రాహ్మణులకు, పూజారులకు అండగా నిలుస్తోందన్నారు. గత టీడీపీ హయాంలో ఒక్క సంక్షేమ పథకం కూడా అందిన పాపాన పోలేదన్నారు. ఆ పార్టీ కార్యకర్తలు, అనుచరులు జన్మభూమి కమిటీల సభ్యులే దోచుకొని దాచుకునేవారన్నారు. జగనన్న ప్రభుత్వంపై విమర్శలు చేయడమే టీడీపీ నాయకులు, కార్యకర్తలు పనిగా పెట్టుకున్నారని విమర్శలు చేశారు. 2024లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో జగనన్నను గెలిపించుకుందాం, మరిన్ని సంక్షేమ పథకాలను పొందుదామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రాజేశ్వర్‌రెడ్డి, నాగరాజు, బాలాజీ, చలపతి, నగరూరు గద్దం చంద్రశేఖర్‌రెడ్డి, వైస్ చైర్మన్ నరసింహులు, చిన్నా, నాయకులు సన్ని, బ్రహ్మి, గౌస్, ఈశ్వర్, వెంకటేష్, ఫయాజ్, ఈరన్న, మమ్ముత్తుస్వామి, చిన్న, నాగేంద్ర, నారాయణ, వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## టిడిపి అధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావుపూలే వర్ధంతి



**కర్నూలు న్యూసిటి, నవంబరు 28, ప్రభాతవార్త:** బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే 133వ వర్ధంతి కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు బిసిసెల్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి కర్నూలు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బిటి నాయుడు, రాష్ట్ర పార్టీ బిసి సాధికార కమిటీ కన్వీనర్ వై నాగేశ్వర్‌యాదవ్, కోడుమూరు టిడిపి ఇంచార్జీ అకేపోగు ప్రభాకర్‌లు హాజరయ్యారు పార్టీ నాయకులు ముందుగా జ్యోతిరావుపూలే విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి ఘనంగా నివాళ్లు అర్పించారు. కార్య క్రమంలో బిటి నాయుడు, వై నాగేశ్వర్‌యాద్, ప్రభాకర్‌లు పూలే గురించి వివరించి మహాత్మ అనగానే మనకు ముందు గుర్తుకు వచ్చేది జాతిపిత మహాత్మగాంధీ అని అంతకుంటే ముందుగా జ్యోతిరావుపూలే మహాత్మ అనే బిరుదు పొందారని గుర్తుచేశారు. బడుగు, బలహీనవర్గాల వారు అనాదిగా అణివేతకు గురవుతున్నా సమయంలో పూలే వారి యొక్క వెనుకబాటు తనాన్ని రూపుమాపాలన్న ఉద్దేశ్యంతో దీనికి పరిష్కారం విద్య ఒక్కటేనని అందుకని విద్య నేర్చుకునేందుకు ప్రతిఒక్కరు ముందుకురావాలని పిలుపునిచ్చారు. స్త్రీలకు కూడ విద్య యొక్క ప్రాధాన్యతను తెలియజేప్పెందుకు ముందుగా వారి సతీమణి సావిత్రీబాయి పూలేతో మొదలుపెట్టారని గుర్తుచేశారు. టిడిపిని స్థాపించిన ప్రారంభంలోనే బడుగు బలహీనవర్గాల పార్టీని అని వారి వల్ల ఎంతో మంది బిసి సామాజికవర్గాలకు చెందిన వారు రాజకీయపరంగా ఉద్యోగపరంగా ఉన్నతికి చేరుకున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం యవగళం పేరుతో నిర్వహిస్తున్న నారా లోకేష్ రాష్ట్రంలోని బిసి వర్గాల వారి సమస్యలు తెలుసుకున్నారన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టిన వెంటనే మొదటి సంతకం బిసి చట్టంపై చేస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో బిసిసెల్ రాష్ట్ర అధ్యక్షులు సత్రం రామకృష్ణుడు, బిసి నాయకులు సంజీవలక్ష్మి, కె నాగేంద్ర, కె పరమేష్, తిరుపాల్‌యాదవ్, కే మహేష్‌గౌడ్, రజక రాంబాబు, నాగరాజు యాదవ్, రాజుయాదవ్, విజయ్‌కుమార్, షెక్షావలి, శివశంకర్ నాయుడు, ఆనంద్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# నవరత్నాల పేరుతో నవమోసాలు తగిన మూల్య దగ్గరలోనే - బిసి

**అర్‌లింగందిన్నె(కోవెలకుంట్ల), నవంబరు 28, ప్రభాతవార్త :** ఒక్క చాన్సు పేరుతో నవరత్నాలు అందిస్తామని ప్రజలను నవమోసాలు చేస్తున్నారని దానికి తగిన మూల్యం ప్రజలు చెల్లించే రోజులు దగ్గరలో ఉన్నాయని మాజీ యంయల్ఎ బిసి జనార్ధనరెడ్డి అన్నారు. బాబు షూర్టిభవిషత్తు గ్యారెంటీ పేరులో నిర్వహిస్తున్న కార్యక్రమంలో బాగంగా మంగళవారము నియోజక వర్గంలోని అర్‌లింగందిన్నె గ్రామంలో నిర్వహించారు. ఈసందర్భముగా గ్రామంలో అయనకు ఘన స్వాగతము పలికారు,. అనంతరము అయన ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం మీకు ఏమి ఇస్తున్నది నవరత్నాలు అమలు చేస్తుందా మీకు పథకాలు ఇస్తునే అన్నివస్తువుల ధరలు పెంచుతు పోతుందని చెప్పారు. మీకు అమ్మవడి ఇంట్లో అందిరకి ఇస్తామని చెప్పి అదికారము చేపట్టిన పిదప ఒక్కరికే అది కూడా కరెంటు బిల్లు, 300యూనిట్లకు దాటవద్దని అలాగే నీటి పారులదల పొలం ఉండరాదని ఎన్నో నిబందనలు పెట్టి మీకు ముందు చెప్పిన దానికంటే రూ 2000తక్కువ ఇస్తున్నారని చెప్పారు. మేము వస్తే అలా చేయకుండా ఇంట్లో ఎంత మంది ఉన్నా అందరికి అమ్మకు వందన పేరుతో రూ 15000ఎలాంటి నిబందనలు లేకుండా అందిస్తామని చెప్పారు. అలాగే 18సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ఏడాదికి రూ 18000అందిస్తామని చెప్పారు. రైతులు ఏటా రూ 20000 అందిస్తామని చెప్పారు., అలాగే గతంలో ఉన్న చంద్రన్న బీమాను తిరిగి పునరుద్దిస్తామని చెపారు అలాగే మీరు ఏ బస్సు ఎక్కిన ఉచితంగా తీసుకుని వెల్లి తిరిగి మీ ఇంటికి ఉచితముగా చేరుస్తామన్నారు. అలాగే మీ పిల్లల బంగారు భవిషత్తు ఒక్క బాబుకే సాద్యమని ఇక్కడున్న ఈ చిన్నారులు భవిషత్తులో మంచి ఉద్యోగాలు రావలంటే బాబు రావాలని చెప్పారు. అలాగే మహిళలకు ఏడాదికి మూడు సిలెండర్లు ఉచితంగా అందిస్తామని చెప్పారు..మీ గ్రామంలో అన్ని వీదుల్లో ఎవరి హయాంలో సిమెంటు రోడ్లు ఏర్పాట్లు జరిగిందో మీకే తెలుసులన్నారు. అందువల్ల మీ పిల్లల భవిషత్తు, మీ గ్రామాబివృద్ధి జరుగాలంటే మళ్లి బాబు రావలని చెప్పారు. మరో మారు వారు చెప్పే మోసాలకు మీరు అశపడితే ఇక మన బ్రతుకులు అందకరాములోకి నెట్టుతారని అందుకే అలోచించి జాగ్రత్త పడడండిఅంటు బిసి పిలుపు నిచ్చారు.

